# ప్రజాజ్యోతి
## నిజామాబాద్ కామారెడ్డి

శనివారం । 18 । అక్టోబరు । 2025 పేజీలు 6





**నేడు బీసీ సంక్షేమ సంఘం బంద్**

లోపలిపేజిల్లో కథనాలు



# కలెక్టర్ తనిఖీ

2



# జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు 427

4



## ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్

**- ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత స్థాయిని పెంచాలి.**

**- పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి.**

భిక్కనూరు అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)

భిక్కనూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ ఉదయం 10:00 గంటల నుండి 1:00గంటల ప్రాంతంలో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలోని అన్ని తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల మేధ స్థాయికి పరీక్ష పెట్టారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థుల ప్రతిభా, పాటవాలను తెలుసుకోవడానికి సూర్యగ్రహణ నమూనాల గురించి అడగగా వారు ఉత్తమ ప్రతిభ కనబరిచి సమాధానాలు చెప్పడంతో కలెక్టర్ సంతోషించి 20 మంది విద్యార్థులకు లాంగ్ నోట్స్ బుక్స్ బహుమతులుగా అందించారు. అదేవిధంగా అన్ని తరగతుల విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధం చేయాల్సిందిగా, ప్రభుత్వ పాఠశాలల యొక్క ఉత్తీర్ణత రేటును పెంచే దిశగా ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు,మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి తహసిల్దార్ సునీత దేవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి , కార్యదర్శి మహేష్ గౌడ్, ఆర్ ఐ బాలయ్య మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## కాలి నడకన పండరి పూర్ మహా పాద యాత్ర

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)

సోమలింగేశ్వర స్వామి ఆలయం నుంచిమహా పాదయాత్రగా కాలినడకన పండర్ పూర్ కు రాములు మహారాజ్ నాందేవ్ మహారాజ్ ఆధ్వర్యంలోబయలుదేరిన స్వాములు..

శుక్రవారం సోమలింగేశ్వర ఆలయం వద్ద సోమలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పండల్పూర్ స్వాముల మహాపాదయాత్ర గా రాములు మహారాజ్ స్వామి మహా పాదయాత్ర కమిటీ అధ్యక్షులు, నాందేవ్ మహారాజ్ భజన సాంప్రదాయ పదం కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో వెళ్లే స్వాములకు జెండా ఊపి స్వాగతం పలికిన బోర్లం గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు పెద్ద పట్లోళ్ల పర్వా రెడ్డి ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండల నాయకులు గోపన్ పల్లి సాయిలు,మన్నేచిన్న సాయిలు, సతీష్ గౌడ్ మన్నే రమేష్ వండర్ఫుల్ మహా పాదయాత్రకు బయలుదేరినస్వాములు కబీర్ మహారాజ్,భూమయ్య మహారాజ్,కిష్టయ్య,మహారాజ్ మంద సాయిలు మారాజ్ విట్టల్ మారాజ్, కిషోర్ మహారాజ్, పండరి మహారాజ్ భాస్కర్ మహారాజ్ అంబయ్య మహారాజ్ సుదర్శన్ మహారాజ్ గంగాధర్ మారాజ్ పాల్గొన్నారు



# ప్రతి నెల 150 కు పైగా ఫోన్స్ రికవరీ

**- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,**




కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 17. (ప్రజాజ్యోతి)

సెల్ ఫోన్ పోయినా, చోరీకి గురైనా ఆందోళన అవసరం లేదు సీఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చు అని జిల్లా పోలీస్ ఎస్పీ యం.రాజేష్ చంద్ర, తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యావసరమైనదని, అందులో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్లు, సోషల్ మీడియా అకౌంట్లు, వ్యక్తిగత ఫోటోలు వంటి కీలకమైన డేటా ఉంటుందని ఎస్పీ తెలిపారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నవారు కేవలం పరికరాన్ని మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారాన్ని, ఆర్థిక భద్రతను కూడా కోల్పోతున్నారు అని ఆయన అన్నారు.మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వాలని, అలాగే సిమ్ కార్డ్ ను బ్లాక్ చేసి అదే నంబరుతో కొత్త సిమ్ తీసుకోవాలని సూచించారు. అనంతరం సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో ఐఎంఈఐ నంబర్‌ను బ్లాక్ చేయడం ద్వారా ఫోన్‌ను సులభంగా గుర్తించి తిరిగి పొందే అవకాశం ఉందని ఎస్పీ వివరించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఆర్.ఎస్.ఐ బాలరాజు మరియు 6 మంది కానిస్టేబుళ్లతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేయబడింది. ఈ సంవత్సరం ఎనిమిదో దఫాగా గత 15 రోజుల్లో ఈ బృందం 164 మొబైల్ ఫోన్లను రికవరీ చేసింది. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు మొత్తం 1,579 మొబైల్ ఫోన్లు, సుమారు 2.53 కోట్ల విలువగలవి, బాధితులకు అందజేశాం అని ఎస్పీ అన్నారు. సీఈఐఆర్ పోర్టల్ ప్రారంభం నుండి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 4,026 మొబైల్ ఫోన్లు (6.45 కోట్ల విలువగలవి) రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా 164 మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సభ్యులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది. ఇప్పటి వరకు రికవరీ చేసిన మొబైల్ ఫోన్ల వివరాలు బాధితులకు తెలియజేయబడతాయి. వారు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి ఆర్ఎస్ఐ బాలరాజు (ఫోన్: 8712686114) ని సంప్రదించి సంబంధిత వివరాలు చూపించి తమ మొబైల్ ఫోన్లను స్వీకరించవచ్చు.

## దహనం

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)




దీపావళి పండుగను పురస్కరించుకుని బాన్సువాడ పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో చిన్నపిల్లల ఆరోగ్యానికి ముప్పుగా మారిన జంక్ ఫుడ్‌లను ఆధునిక నరకాసురుడిగా ప్రతీకాత్మకంగా చూపిస్తూ జంక్ ఫుడ్ నరకాసురుని బొమ్మ దహనం కార్యక్రమాన్ని విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జంక్ ఫుడ్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై పిల్లల్లో అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యమని ప్రిన్సిపాల్ లావణ్య నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌభాగ్య, వీణ, సునీత, సుష్మా, రేఖ, మౌనిక, గౌతమి, సవిత తదితరులు పాల్గొన్నారు.

## 4వ విడత సామాజిక తనిఖీ

రామారెడ్డి అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండల కేంద్రంలో శుక్రవారం రైతు వేదిక ప్రాంగణంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా నాలుగవ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్ డిఓ వామన్ రావు, ఎంపీడీవో నాగేశ్వర్, ఎంపీఓ తిరుపతిరెడ్డి, రాఘవన్, శ్రీనివాస్, సాయి జ్ఞానేందర్, ఏపీఓ ధర్మారెడ్డి, ప్రదీప్ కుమార్, వినోద్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



## బంద్ తో బీసీల తడాఖా చూపిస్తాం

**- బీసీ జేఏసి సమావేశంలో నిర్ణయం**

కామారెడ్డి టౌన్ అక్టోబర్ 17. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ శనివారం జరగబోయే బీసీ జేఏసీ బంద్ లో సబ్బండ వర్గాలు పాల్గొని బంద్ ని విజయవంతం చేయాలని కోరారు. దీనిలో భాగంగా విద్యా, కిరాణా, వాణిజ్య, వర్తక, ఆటో సంఘాలందరినీ స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాలని కోరడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో బంద్ పాటించి గ్రామ స్థాయి నుండి జిల్లా వరకు నిరసనలు తెలిపి బీసీల ఐక్యత చాటాలన్నారు. అదనపు కలెక్టర్, డీఈఓ, ఎన్జీవో, టీఎన్జీవో సంఘాల జిల్లా అధ్యక్షులకు మద్దతు కోరుతూ వినతిపత్రాలు సమర్పించడం జరిగిందన్నారు.మేమెంతో మాకంత అనే నినాదంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో సాధించే వరకు నిరంతరం ఉద్యమిస్తామని, ఈ బంద్ ధ్వారా బీసీల సత్తా ఏందో ఢిల్లీకి షెక తగిలేలా నిరూపిస్తామని పేర్కొన్నారు. నేటి బంద్ కోసం ఉద్యమ స్ఫూర్తి తో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాలు అదేవిధంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, టీజేఎస్, సీపీఐ, సీపీఎం, సీపీఎంఎల్, ప్రజాపంత్ నాయకులు పాల్గొని విజయవంతం కోసం ప్రణాళికా రచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నీల నాగరాజు ముదిరాజ్, కొడకల గోవర్ధన్ ముదిరాజ్, కుంబాల లక్ష్మణ్ యాదవ్, శివరాములు, పండ్ల రాజు, కుంబాల రవి, నాగరాజ్ గౌడ్, మార్కంటి భూమన్న, కొత్తపల్లి మల్లన్న, గైని శ్రీనివాస్ గౌడ్, కన్నయ్య, గణేష్ నాయక్, చింతల శంకర్, బాను, రాజయ్య, సాయి కృష్ణ, రాజీవ్, రాజేందర్, ఎల్లయ్య పాల్గొన్నారు.

# తెలంగాణ బంద్ ను జయప్రదం చేయండి

**మన్నవ హరిప్రసాద్ , పొలిట్ బ్యూరో సభ్యుడు,సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్**

రామారెడ్డి అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)

సిపిఐ (ఎమ్.ఎల్) రెడ్ స్టార్ స్థానిక సంస్థలలో వెనుకబడిన వర్గాలకు బిసి 42% రిజర్వేషన్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 9 ని బలపరుస్తున్నది. దీనిపై తెలంగాణ హైకోర్టు ఇచ్చినటువంటి స్టే ఉత్తర్వులు నిలుపుదల చేయాలని కోరుచున్నది. అదేవిధంగా జీవో 9 ప్రకారం తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగం తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని సిపిఐ(ఎంఎల్) రెడ్ స్టార్ డిమాండ్ చేస్తున్నది. బీసీలు స్థానిక సంస్థల్లో వారి వాటా కోసం చేసిన డిమాండ్‌కు తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నది. అలాగే వెనుకబడిన కులాల జాయింట్ యాక్షన్ కమిటీ బిసి- జేఏసీ పిలుపునిచ్చిన అక్టోబర్ 18 రాష్ట్రవ్యాప్తంగా జరిగే



బంద్‌కు సిపిఐ( ఎమ్.ఎల్)రెడ్ స్టార్ తన సంపూర్ణ మద్దతును తెలియ చేస్తోన్నది. ఈ పిలుపు వెనుకబడిన వర్గాల, కులాల ఒక విభాగం కోరిక మాత్రమే కాదు %-% ఇది అణచివేత, దోపిడీ, మరియు కుల, వర్గ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రజల సామూహిక పోరాటానికి శక్తివంతమైన వ్యక్తీకరణ.తెలంగాణ లో, వెనుకబడిన కులాల హక్కుల కోసం జరుగుతున్న పోరాటం మళ్లీ సామాన్య సమానత్వం, సమ న్యాయానికి సంకేతంగా మారింది. పాలక వర్గాలు సంవత్సరాల తరబడి అణచివేసిన దళిత, వెనుకబడిన వర్గాల స్వరం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా గౌరవం, సామాజిక మార్పు కోసం గర్జనగా మారింది. వెనుకబడిన కులాల రిజర్వేషన్ ప్రశ్న కేవలం ఒక చట్టపరమైన లేదా పరిపాలనా విషయం మాత్రమే కాదు %-% ఇది ఆర్థిక, సామాజిక, రాజకీయంగా బలపడటం కోసం కార్మిక ప్రజలు సాగిస్తున్న చారిత్రక పోరాటంలో భాగమైన నైతిక మరియు రాజకీయ హక్కు.హైకోర్టు, సుప్రీం కోర్టు ప్రజాస్వామ్య, రాజ్యాంగ న్యాయస్ఫూర్తిని,ఆదేశిక సూత్రాలను అనుసరించి వ్యవహరించాలని, అధికారం, వనరుల పై ఆధిపత్యం కొనసాగించాలని ప్రయత్నించే ఆధిపత్య ప్రభుత్వ వర్గాల ప్రయోజనాలకు తలవంచకూడదని సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్ ప్రకటిస్తున్నది. 42% వెనుకబడిన కులాల రిజర్వేషన్ డిమాండ్ శతాబ్దాలుగా కొనసాగుతున్న జాతి లేదా కుల ఆధారిత దోపిడీని కూల్చివేయడానికి, ఈ దేశానికి వెన్నెముక అయిన శ్రామికులకు న్యాయాన్ని పునరుద్ధరించడానికి అవసరమైన కీలకమైన ఒక ముందు అడుగు.బీసీ సంఘాలు మరియు ప్రజాస్వామ్య శక్తులు వెనుకబడిన కులాల జాయింట్ యాక్షన్ కమిటీ పతాకం కింద ఐక్యమై ప్రజా ఐక్యతను చూపినందుకు మేము అభినందిస్తున్నాము. అక్టోబర్ 18 బంద్ పిలుపు ఒక న్యాయమైన ప్రజా ప్రతిఘటన చర్య, వర్గ పాలకులు మరియు కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడిన ప్రభుత్వాలు సంవత్సరాలుగా దోచుకున్న హక్కులను తిరిగి పొందే పోరాటం. సిపిఐ (ఎం.ఎల్ )రెడ్ స్టార్ అన్ని ప్రగతిశీల, ప్రజాస్వామ్య, విప్లవ శక్తులను ఈ ప్రజా ఉద్యమానికి క్రియాశీల మద్దతు ఇవ్వాలని పిలుపునిస్తుంది. ప్రతి గ్రామం, పట్టణం, పనిస్థలం వెనుకబడిన కులాలకు న్యాయం,ప్రజలకు అధికారం అనే నినాదంతో మార్మోగాలి.

# బంద్ కు సంపూర్ణ మద్దతు

## – తెలంగాణ ముదిరాజ్ మహాసభ

రామారెడ్డి అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)
బీసీ సంఘాల జేఏసీ బంద్ పిలుపుకుమద్దతు,ప్రకటిస్తున్నామని కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బట్టు విఠల్.ముదిరాజ్ తెలిపారు.వారు మాట్లాడుతూ బీసీలకు 42 % శాతం రిజర్వేషన్ల ను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఈనెల 18న బంద్ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు తెలియ జేస్తుంది. కామారెడ్డి జిల్లాలోని,వివిధ మండలంలోని గ్రామంలోని ముదిరాజ్ మహాసభ నాయకులు బిసి సంఘ నాయకుల తో కలిసి బందులో పాల్గొనాలని జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ కోరారు.సామాజిక న్యాయం,ఆర్థిక ప్రగతి,రాజకీయ వాటా కోసం అన్ని రంగాల్లో,న్యాయం జరగాలని మేము ఎంత మంది మాకు అంత వాటా జనాభా దామాషా ప్రకారం ప్రతి ఒక్కరికి రావాలని విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో శాసన రంగాల్లో ప్రతి ఒక్కరి వాటాను ఎవరికి వారు పంచాలని అభిప్రాయాన్ని భావిస్తుంది. న్యాయమైన డిమాండ్ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లు ప్రకటించిన విషయం తెలిసిందే.స్థానిక సంస్థల ఎన్నికలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసి, రిజర్వేషన్ల ను అమలు చేయడం కోసం ఇచ్చిన జీవో 9 ను అమలు కాకుండా నోటి కాడి ముద్దను లాగేసు కున్న అగ్రవర్ణాల, తరపున హైకోర్టు లో కేసు




వేసినందున హైకోర్టు స్టే విధించింది, అగ్రవర్ణాలు భూస్వామి వ్యవస్థ బీసీలకు మోసం చేసే కుట్ర జరుగు తుందో దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాష్ట్ర,వ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు చట్టసభ ల్లో రిజర్వేషన్లు రావాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన బీసీ సంఘాల జేఏసీ బంధుకు పిలుపు ఇచ్చిందో దాన్ని ముదిరాజ్ మహాసభ,కార్యకర్తలు నాయకులు జిల్లా వ్యాప్తంగా పాల్గొని మద్దతు తెలియజేయాలని పిలుపునిస్తున్నాం, అని విద్య పాఠశాలలు వాణిజ్య కిరాణా,వర్తక వ్యాపారస్తులు హోటల్ సినిమా థియేటర్ పెట్రోల్ బంకులు మూసి వేయాలనారు.బస్సులు,ఆటోలు ప్రైవేటు వాహనదారులు బంద్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఉద్యోగులు కూడా బంద్ లో ప్రశాంతంగా పాల్గొనలని పిలుపునిచ్చారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నలుగురికి జైలు శిక్ష

ఎల్లారెడ్డి, అక్టోబర్– 17 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపి పట్టుబడిన నలుగురిని శుక్రవారం ఎల్లారెడ్డి ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సుష్మ ముందు ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో నలుగురికి ఒక రోజు జైలు శిక్ష, రూ.1100/- జరిమాన విధించటం జరిగిందని ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా అందరూ జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.

## సరస్వతీ విగ్రహ ప్రతిష్టాపన

ఎల్లారెడ్డి, అక్టోబర్ –17 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఐదవ వార్డు గండిమాసానిపేట్ లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్త్యాల సుజాత పాఠశాల ఆవరణలో సరస్వతిదేవి ప్రతిమను ప్రతిష్ఠించారు. శ్రీ, శే ముస్త్యాల సుధాకర్ జ్ఞాపకర్థంతో ఏర్పాటు చేసిన విగ్రనికి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యశాఖధికారి రాజులు పాల్గొన్న ప్రభుత్వ పాఠశాలలో చక్కటి వాతావరణం ఏర్పాటు చేయడమే కాకుండా చదువుల తల్లి విగ్రహాన్ని ఏర్పాటు దాతలు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజులు, పాఠశాల ఉపాధ్యాయురాలు రేణుక, సహోపాధ్యాయులు వెంకటయ్య, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు,యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోటో వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం

సదాశివనగర్ అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)
సదాశివనగర్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడితో పాటు కార్యవర్గ సభ్యులను, పాత కార్యవర్గాన్ని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన అధ్యక్షుడు బద్దం రాజు, ప్రధాన కార్యదర్శి క్రాంతి, కోశాధికారి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు శేఖర్, గౌరవ అధ్యక్షులు డి.ఆశన్న, గౌరవ సలహాదారు ఉమా శేఖర్, కుటుంబ భరోసా ఇన్చార్జి శ్రీను, మాజీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రాజు,సాయిబాబా, కార్యవర్గ సభ్యులు గంగాధర్, రంజిత్,సంతోష్ ,వంశీ, చిన్న రాజు,రవి, నిశాంత్, రవితేజ, సాయి, ప్రశాంత్, దివాకర్, సాగర్ ,కృష్ణ, వేణు, భాను తదితరులు పాల్గొన్నారు.



## ఇస్రో సందర్శనకు విద్యార్థిని ఎంపిక



గాంధారి అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)
జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)సందర్శనకు గాంధారి మండలంలోని పేట్ సంఘం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని జి.శరణ్య ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జనరల్ నాలెడ్జ్ (జికే) పరీక్షలో శరణ్య అత్యద్భుతమైన ప్రతిభను కనబరిచి, ఇస్రో పర్యటనకు ఎంపిక కావడం తమ పాఠశాలకు, గ్రామానికి ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.శరణ్య సాధించిన ఈ ఘనతపై పాఠశాల అధ్యాపక బృందం, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వారు విద్యార్థిని శరణ్యను ప్రత్యేకంగా అభినందించారు. అంతరిక్ష పరిశోధనా కేంద్రమైన ఇస్రో సందర్శన ఆమె భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## భవితలో ఫిజియోథెరపీ క్యాంపు

గాంధారి అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలోని భవిత ప్రత్యేక పాఠశాలలో శుక్రవారం రోజు దివ్యాంగుల కోసం ఫిజియోథెరపీ క్యాంపును విజయవంతంగా నిర్వహించారు. డాక్టర్ స్వాతి ఈ క్యాంపును నిర్వహించి, దివ్యాంగులకు అవసరమైన వ్యాయామ పరీక్షలు, సలహాలు అందించారు.ఈ క్యాంపులో మొత్తం పదిమంది దివ్యాంగులు పాల్గొని, ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకున్నారు. దివ్యాంగులు ఆరోగ్యంగా, ఉల్లాసంగా జీవించడానికి ఫిజియోథెరపీ ఎంతగానో ఉపయోగపడుతుందని డాక్టర్ స్వాతి తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఉపాధ్యాయులు శీను, పెంటయ్య మరియు భవిత ఇన్చార్జి సాయన్నలు మాట్లాడుతూ, మండలంలోని దివ్యాంగులందరూ ఇలాంటి శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. దివ్యాంగులకు మెరుగైన సేవలు అందించడానికి భవిత ప్రత్యేక పాఠశాల ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.






## పోలీస్ కళాజాత అవగాహన సదస్సు

రామారెడ్డి అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోసానిపేట గ్రామం లోని హై స్కూల్ లో శుక్రవారం పోలీస్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా
ప్రేమలు, మోసం, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా,మాదక ద్రవ్యలపై అవగాహన కార్యక్రమం కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాలతో కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందంచే కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా సైబర్ నేరాలు కోసం టోల్ ఫ్రీ1930 నెంబర్ కు ఫోన్ చేయాలని సూచిస్తూ షి టీమ్స్ సభ్యులు సౌజన్య, భూమయ్య ,అవగాహన కల్పించారు. షి టీమ్స్ నెంబర్ 8712686094 అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేయాలని,రోడ్డు ప్రమాదాల నివారణ,డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్,మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పడకుండా, మహిళలు చిన్న పిల్లలపై జరుగు హత్య నేరాలు, బాల్య వివాహాలు,చిన్న పిల్లల పై జరిగే లైంగిక నేరాలు అదేవిదంగా మానవ అక్రమ రవాణా ,సెల్ ఫోన్స్ యూట్యూబ్,ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్, సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి,యు.శేషారావు, ప్రభాకర్,సాయిలు, పాటలు,మాటల ద్వారా విద్యార్థినిలకు అర్థమయ్యే విధంగా వివరించి కార్యక్రమం విజవంతం చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెడ్ మాస్టర్ రాజలింగం, పాఠశాల టీచర్స్, ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తుతో విద్యుత్ షాక్ తగిలి బాలుడి మృతి

నాగిరెడ్డిపేట్,అక్టోబర్17(ప్రజాజ్యోతి):
ప్రమాదవశాత్తుతో విద్యుత్ షాక్ తగిలి బాలుడి మృతి చెందిన సంఘటన మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామ శివారులో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చిత్తూరు జిల్లా రామసముద్రంకు చెందిన సయ్యద్ చోటు(16) కొంత మంది గ్రామస్థులతో కలిసి బాతులు మేపడానికి శుక్రవారం ఉదయం నాగిరెడ్డిపేట్ గ్రామానికి వచ్చారు.గ్రామా శివారులోని బంజారా గ్రామంలోని పోచారం కెనాల్ ప్రక్కన తన బాతులను మేపుతుండగా,అతని బాతుల మందాలోంచి కొన్ని బాతులు పంట పొలాల్లోకి వెళ్లగా వాటిని మళ్లించడానికి పొలం వైపు వెళ్లిన సయ్యద్ చోటు అక్కడే పొలం వద్ద ఉన్న స్టార్టర్ బాక్సువద్ద ఉన్న కరెంట్ వైరు తగిలి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురయ్యాడు.దీంతో వెంటనే బాలుడిని చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా,పరిశీలించిన డాక్టర్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.మృతుడి తల్లి సయ్యద్ ముంతాజ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నేడు బీసీ సంక్షేమ సంఘం బంద్



గాంధారి మండల కేంద్రంలో బంద్‌కు సంఘీభావం తెలపాలని పిలుపు..

గాంధారి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)
బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో, బంద్‌ను విజయవంతం చేయాలని గాంధారి మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు శుక్రవారం విలేకరుల సమావేశంలో కోరారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకై రాష్ట్రవ్యాప్తంగా నేడు బంద్ జరుగుతున్నందున, గాంధారి పట్టణంలోనూ బంద్‌ను విజయవంతం చేయాలని మండల బీసీ సంఘం నాయకులు కోరారు. ఈ డిమాండ్‌ను బలంగా వినిపించేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. నేటి బంద్‌లో అన్ని రకాల వ్యాపార, వాణిజ్య సంస్థలు పాల్గొనాలని, తద్వారా బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటానికి మద్దతు తెలపాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు సహా అన్ని వర్గాలు బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. నేటి బంద్‌ను శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని గాంధారి మండల బీసీ సంక్షేమ సంఘం సంకల్పాన్ని వ్యక్తం చేసింది. చట్టబద్ధంగా బీసీలకు దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## బీసీ సంఘాల రాష్ట్ర బంద్ సందర్భంగా టోర్నమెంట్ కం సెలక్షన్ వాయిదా

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 17. (ప్రజాజ్యోతి)
బిసి సంఘాల రాష్ట్ర బందు సందర్భంగా నేడు జరగవలసిన కామారెడ్డి నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల అర్చరి మరియు సేపక్ తక్రా టోర్నమెంట్ కం సెలక్షన్స్ ను పోస్ట్ ఫోన్ చేయడం జరిగింది. తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తాము గమనించగలరు. ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కామారెడ్డి.

## బీసీ బంద్‌కు ఎమ్మెల్యే మదన్ మోహన్ సంపూర్ణ మద్దతు



ఎల్లారెడ్డి, అక్టోబర్ - 17 (ప్రజా జ్యోతి)
బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, బీసీ సంఘాలు నేటి తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ బంద్‌కు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి సంఘీభావం వ్యక్తం చేస్తుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు బీసీలకు 42శాతం రేజర్వేషన్ల కోసం అన్ని విధాలుగా పోరాడుతాం రాజకీయాలు ఎన్నికల వరకే రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన ఆవశ్యకత ఉంది. రాహుల్ గాంధీ గారి ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారు . బీసీ బంద్ తో బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి. ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున బంద్‌లో పాల్గొని దీన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

గాంధారి అక్టోబరు 17 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామంలో శుక్రవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పశువైద్య సిబ్బంది మూగజీవాలకు టీకాలు వేయడంతో పాటు, వ్యాధిగ్రస్త పశువులకు చికిత్సలు అందించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా పశువుల ఆరోగ్యంపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, వ్యాధులు సోకకుండా పాటించాల్సిన నివారణ చర్యలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణు, ఓ ఎస్ మల్లా రెడ్డి, గోపాలమిత్ర రాములు, ప్రసాద్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ కామారెడ్డి మండల నూతన కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి రూరల్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి
బీజేపీ జిల్లా కార్యాలయంలో శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారి ఆదేశాల మేరకు కామారెడ్డి మండల అధ్యక్షులు చందన శ్రీధర్ మండల కార్యవర్గాన్ని ఎన్నికొని నూతన కార్యవర్గాన్ని సన్మానం చేయటం జరిగింది. ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన చెన్నాల అనిల్ రెడ్డి మండల ఉపాధ్యక్షులుగా, చెట్కూరి మహిపాల్ మండల యువ మోర్చా అధ్యక్షుడిగా , దేవునిపల్లి పోచయ్య దళిత మోర్చా అధ్యక్షుడిగా ఎన్నికవడం జరిగింది.

## ఎల్లారెడ్డిలో ప్రారంభమైన ఆర్టీసీ కార్గో సేవలు

ఎల్లారెడ్డి, అక్టోబర్ 17,(ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి పట్టణంలోని స్థానిక నూతన ఆర్టీసీ బస్టాండులో శుక్రవారం ఆర్టీసీ కార్గో సేవలను మున్సిపల్ మాజీ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాశీరామ్ ఆర్ఎంఈ నిజామాబాద్, కిషోర్ బాన్సువాడ డిఎం ఈ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మంచిర్యాల విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.



## వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం

మోర్తాడ్ అక్టోబర్ 17(ప్రజా జ్యోతి) మోర్తాడ్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని మోర్తాడ్ తిమ్మాపూర్ పాలెం గ్రామాలలో వరి ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రలను జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి మొక్కజొన్న కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో మోర్తాడ్ తహశీల్దార్ కృష్ణ ఏఎంసి చైర్మన్ పాలెపు నర్సయ్య ఏఎంసి వైస్ చైర్మన్ సుంకేట బుచ్చయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు సంఘం పర్సనల్ ఇంచార్జ్ పోషన్న డైరెక్టర్లు భూతిపురం మహిపాల్ నవీద్ మోత్కు భూమన్న జిల్లా సెక్రటరీ గిర్మాజీ గోపి గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు నాయకులు సంఘం సిబ్బంది ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు 427 ఏర్పాటు

-డీసీవో రామ్మోహన్



నాగిరెడ్డిపేట్,అక్టోబర్17(ప్రజాజ్యోతి):
జిల్లాలో వరిధాన్యం కొనుగోలు చేయడానికి 427 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామని డీసీవో రామ్మోహన్ తెలిపారు. శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని నాగిరెడ్డిపేట్, గోలిలింగాల, మాల్తుమ్మెద, లింగంపల్లి, తాండూర్ గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో వరిధాన్యం కొనుగోలు కోసం జిల్లాలో ఐకేపీ ద్వారా 194,సొసైటీల ద్వారా233 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ లో 5 లక్షల 99వేల 212 మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేయడానికి అంచనా వేసినట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని ఏర్పాట్లను చేశామన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సొసైటీ సిబ్బందికి సూచించారు. ధాన్యాన్ని విక్రయించిన రైతులకు ధాన్యం తూకం వేసిన ట్యాబ్ ఎంట్రీ నిర్వహించి రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు చేస్తామని తెలిపారు.రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.ఆయన వెంట మాల్తుమ్మెద,తాండూర్ సొసైటీల సీఈఓవోలు సందీప్,మురళి,క్లస్టర్ అధికారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గాంధారిలో తడిసిన 60 క్వింటాళ్ల బియ్యం వేలం



గాంధారి అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)
భారీ వర్షాల కారణంగా తడిసిపోయిన చౌక ధరల దుకాణం (రేషన్ షాప్) బియ్యాన్ని బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు.గాంధారి మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణం నంబర్ 2907028 లో పౌరులకు సరఫరా చేయాల్సిన దాదాపు 60 క్వింటాళ్ల సన్న బియ్యం, అకస్మికంగా కురిసిన భారీ వర్షాలకు తడిసిపోయాయి. ఈ నేపథ్యంలో, తడిసిన ఈ బియ్యాన్ని బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు స్థానిక తహసీల్దార్ రేణుక చౌహన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బియ్యం వేలం ప్రక్రియ 22-10-2025 బుధవారం నాడు ఉదయం 11:30 గంటలకు రేషన్ షాప్ నంబర్ 2907028 వద్ద నిర్వహించనున్నట్లు వెల్లడించారు.కావున, ఆసక్తి గల ప్రజలు మరియు వ్యాపారులు ఈ వేలం పాటలో పాల్గొని, తడిసిన బియ్యాన్ని కొనుగోలు చేయవచ్చని ఆమె సూచించారు. వేలంపాటలో అత్యధిక ధర పాడిన వారు ఆ సొమ్మును డిస్ట్రిక్ట్ మేనేజర్, టి.ఎస్.సి.ఎస్.సి.ఎల్, కామారెడ్డి పేరిట డిపాజిట్ చేయవలసి ఉంటుందన్నారు.ఎకౌంట్ నంబర్: 37037119035, ఐఎఫ్ఎస్సి కోడ్: %ాదిఁఐి%0020111, శాఖ: సిరిసిల్ల ఎస్.బి.ఐ. శాఖ,తడిసిన కారణంగా బియ్యం నాణ్యత కొంత తగ్గినా, ఈ బహిరంగ వేలం ద్వారా తక్కువ ధరలో బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు గాంధారి మండల ప్రజలకు అవకాశం లభించిందని ఆమె తెలిపారు.



## వినతి పత్రం అందజేత

కమ్మర్ పల్లి అక్టోబర్ 17,ప్రజా జ్యోతి.
నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మర్పల్లి మండలం హాసాకొత్తూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడాల మల్లేష్, పాలెపు రాజేశ్వర్ లు శుక్రవారం హైదరాబాద్ లోని పీసీసీ కార్యాలయంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి మంత్రులు శ్రీధర్ బాబు సీతక్క లకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,వినతి పత్రం అందించడానికి ముఖ్య కారణం మేము గత 2017 నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ, పార్టీ బలోపేతం కొరకు ప్రముఖ పాత్ర వహిస్తూ వస్తున్నాం, ఇంతకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే ల గెలుపులో బాల్కొండ నియోజకవర్గం నుండి కీలకంగా పని చేసి మెజార్టీ తెచ్చేలా కృషి చేశాం. కానీ బాల్కొండ నియోజకవర్గ, కమ్మర్పల్లి మండల స్థానిక నాయకులు ఇప్పుడు కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి ఇందిరమ్మ కమిటీ లో స్థానం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బి - ఫామ్ లు అందేలా చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కి సీనియర్ల మైన మేము ఇదేంటి అని అడిగితే పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నారు,కాబట్టి ఇకనైనా 2017నుండి పార్టీ కి పనిచేసిన వారిని గుర్తించి, ఇందిరమ్మ ఇండ్ల కమిటీల్లో చోటు, బి ఫామ్ లు,పదవులు వచ్చేలా చూడాలని, పార్టీ అధ్యక్ష పదవి లో ఎవరు ఉన్నా సీనియర్లకు న్యాయం చేస్తూ పార్టీ లో స్థానికంగా కలహాలు లేకుండా చూడాలని తదితర అంశాల పై వినతి పత్రం అందజేశాం అని తెలిపారు. హాసాకొత్తూరు గ్రామానికి ఇప్పుడు వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క బీసీ రిజర్వేషన్ స్థానానికి పార్టీ సీనియర్,విద్యావంతుడైన బీసీ పడాల మల్లేష్ అను నాకు ఏం.పి.టి.సి.గా పార్టీ తరపున పోటీచేసేందుకు అవకాశం కల్పించాలని పార్టీ నాయకులను కోరారు. హైదరాబాద్ పీసీసీ కార్యాలయానికి వెళ్లిన వీరితో పాటు ఈగ మధుసూదన్, పొడేటి ధర్మయ్యా,

## సిపిఆర్ అవగాహన

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 17 (ప్రజా జ్యోతి)
సి పి ఆర్ అవగాహన బస్ స్టాండ్ లో. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గల బస్టాండ్ లో శుక్రవారం 108 సిబ్బంది సిపిఆర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ ఎలా చేయాలి అనే దానిపై ప్రజలకు చక్కగా వివరించారు. గుండె పోటు, కరెంటు షాక్, అనుకోకుండా అపస్మరక్క స్థితిలోకి వెల్లడం లాంటి అత్యవసర సమయంలో ఆగిన గుండెను సిపిఆర్ తో తిరిగి పనిచేశాల చేయవచ్చని అందుకు ప్రతి ఒక్కరు సిపిఆర్ పై కనీస అవగాహన కలిగి ఉండాలని బస్టాండ్ లో ప్రయాణికులకు తెలియజేశారు. అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని 108 సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్ పైలట్ సుధాకర్ ప్రయాణికులు ఉన్నారు.

## విశ్వవిద్యాలయ రిజస్ట్రార్ ఆచార్య యాదగిరికి వినతి పత్రం

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 17 (ప్రజా జ్యోతి)
డిచ్పల్లి తెలంగాణ విశ్వవిద్యాలయంలో శుక్రవారం బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రేపు రాష్ట్ర బంధు కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎం యాదగిరి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర బిసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 18-10-2025 న నిజామాబాద్ జిల్లాలో %దీజ% గర్జన సభనునిర్వహించనున్నట్లు తెలిపారు. లక్ష్మీనారాయణవైస్ ప్రెసిడెంట్ బొబ్బిలి నరసయ్య , కౌన్సిల్ మెంబర్కే. సంగారాజు, వసంతరావు, అనిల్ కుమార్, శ్రీనివాస్,నర్సింహారావు. సాయి గౌడ్. భాస్కర్ తదితరులు తెలిపారు.తెలంగాణ రాష్ట్రానికి అన్ని బీసీ బంధులు విస్తృతంగా హాజరై బీసీ గర్జన సభను విజయవంతం చేయాలనిఅధ్యక్షులు కోరారు. బీసీల హక్కులు,సమస్యలపై ఈ గర్జన సభలో చర్చించనున్నారు.నంద్యాల, నిజామాబాద్, వరంగల్, మెదక్, నల్గొండ,మహబూబ్ నగర్, ఆదిలాబాద్, ఖమ్మం, కరీంనగర్జిల్లాల నుండి బీసీ నాయకులు, కార్యకర్తలు ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలియజేశారు.

# ఆర్మూర్ ఆదర్శంగా నిలవాలి

## ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



ఆర్మూర్, అక్టోబర్ 17( ప్రజాజ్యోతి)
ఆర్మూర్, రోడ్లు,డ్రైనేజీలు అత్యవసరం గా ఎక్కడ ఐతే కావాలి అక్కడే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి అని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, అన్నారు, శుక్రవారం నాడు ఆర్మూర్ ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులతో కలిసి పలు వార్డులలో పర్యటన చేశారు.కొంత కాలంగా వర్షాలకు డ్రైనేజీలు రోడ్లు పూర్తిగా ధ్వంసం అయినాయి అని ఎక్కడ ఐతే అవసరం కచ్చితంగా అవసరం ఉంటుందో ఆర్మూర్ పట్టణానికి 47కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది అని వాటిని సక్రమంగా వినియోగించడం మన బాధ్యత అని ఇరిగేషన్ భూములు దగ్గర కట్టడాలు వెంటనే ఆపివేయాలి అక్రమ కబ్జాలు కాకుండా అధికారులు సమన్వయం తో పని చేయాలి అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు,అదనపు కలెక్టర్ అంకిత్,సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మల్వియ ఇతర అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.
అనంతరం ఆర్మూర్ ప్రాంత రైతుల కోసం ఆర్మూర్ మార్కెట్ యార్డ్ లో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు,ఆర్మూర్ రైతు వేదికలో 224మంది లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అభివృద్ధి లో పోటీ పడాలని డబుల్ బెడ్ రూమ్స్ పంపిణీ ఆర్మూర్ లో పేదవారికి నిజమైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తాం అని ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి అన్నారు.

## కార్యకర్తలే జిల్లా అధ్యక్షుని ఎన్నుకోవడం

### మండలాల వారిగా కార్యకర్తల అభిప్రాయ సేకరణ

### ఏఐసీసీ పరిశీలకుడు రిజ్వాన్ అర్షద్



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 17( ప్రజా జ్యోతి)
నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికలో కార్యకర్తల అభిప్రాయ సేకరణలో భాగంగా ధర్పల్లి లోని పాత గురడి కాపు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన.సంఘటన్ శ్రీజన్అభియాన్,సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆయన ప్రజాస్వామ్య విధానంలో కార్యకర్తల చేతనే జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకోవడం ఎంతో సంతోషకరం. ఇతర పార్టీల్లోలాగా పై అధికారుల నిర్ణయం కాదు, కార్యకర్తలే తామే నాయకుడిని ఎన్నుకోవడం కాంగ్రెస్ ప్రత్యేకత, అని అన్నారు.అదే విధంగా, నిజామాబాద్ జిల్లాకు అగ్రికల్చర్ కళాశాల కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.అగ్రికల్చర్ కళాశాల నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఏర్పడేందుకు తాను వర్షాకాల శాసనసభ సమావేశాల్లో చేసిన కృషి ఫలించిందని చెప్పారు.“42% బీసీ రిజర్వేషన్‌పై కాంగ్రెస్ కట్టుబడి ఉంది. కానీ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు దానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయి. బీసీ సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుంది,” అని భూపతి రెడ్డి తెలిపారు.అలాగే త్వరలో నిజామాబాద్ జిల్లాకు వెటర్నరీ కాలేజ్ కూడా కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరనని చెప్పారు.కర్ణాటక ఎమ్మెల్యే, ఏఐసీసీ పరిశీలకుడు రిజ్వాన్ అర్షద్ మాట్లాడుతూ..“కాంగ్రెస్ పార్టీకి కనీసం ఐదు సంవత్సరాలుగా నిష్కళంకంగా సేవలందించిన, ప్రజలతో కలసి పనిచేసే కార్యకర్తకే జిల్లా అధ్యక్ష పదవి దక్కేలా చర్యలు తీసుకుంటాం,” అన్నారు.గ్రామాల వారీగా, మండలాల వారీగా కార్యకర్తల అభిప్రాయాలు సేకరించి ఏఐసీసీకి పంపిస్తామని తెలిపారు. “సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో ఈ నియామక ప్రక్రియ జరుగుతోంది.బీజేపీ పాలనలో రైతులు, మైనార్టీలు, బలహీన వర్గాలు నష్టపోయారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి పార్టీ విజయాన్ని సాధించాలి,” అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్లమెంటరీ అబ్జర్వర్ బల్మూరి వెంకట్ నర్సింగ్ రావు, మాజీ మేయర్ పవిత్ర, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, శేఖర్ గౌడ్, మునిపల్లి సాయి రెడ్డి, నగేష్ రెడ్డి, మారా చంద్రమోహన్ రెడ్డి, వేణు యాదవ్తో పాటు పలు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, బాకారం రవి, బాలరాజ్, నవీన్ గౌడ్, సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిజిటల్ టీవీల అందించిన దువ్వూరు సంజీవరెడ్డి

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 17 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ రూరల్ సిరికొండ గ్రామ మాజీ సర్పంచ్ దువ్వూరి నర్సయ్య కుమారుడు దువ్వూరు సంజీవరెడ్డి సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 80 వేల విలువగల రెండు 65 ఇంచ్ ల టీవీ లను 6, 7 తరగతులకు డిజిటల్ పాఠాలకు డొనేట్ చేశారు. సిరికొండ ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ సతీష్ గౌడ్ సంజీవ్ రెడ్డితో రెండు డిజిటల్ టీవీలు, విద్యార్థులకు టాయిలెట్ రూములు కావాలని తెలియజేయగా. తన స్వగమం చదువుకున్న పాఠశాలను నేను మర్చిపోను ఎంత సహాయమైనా విద్యార్థులకు చేస్తానని మాట ఇచ్చి ముందుగా రెండు డిజిటల్ టీవీలను అందించడం జరిగింది. అతి త్వరలో టాయిలెట్ రూమ్ లన్ కూడా నిర్మించి ఇస్తానని ఆయన హామీ ఇచ్చారని ప్రధానోపాధ్యాయుడు సతీష్ గౌడ్ తెలిపారు. తన పాఠశాల అనుకొని అందిస్తున్న సహాయానికి సంజీవరెడ్డికి ప్రధాన ఉపాధ్యాయుడు సతీష్ గౌడ్ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులందరూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా స్పందన హాస్పిటల్ ప్రారంభం

ఇందల్వాయి. ( ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్. 17 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి స్టేషన్లో స్పందన హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ హర్షద్, నిజామాబాద్ రూరల్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి స్పందన ప్రైవేట్ ఆసుపత్రిని,రిబ్బనతో కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాట్లాడుతూ స్థానికంగా ఇందల్వాయి మండలంలో ఆసుపత్రిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు,రోగులకు నిత్యం 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలు చేయడానికి మండలంలో స్పందన హాస్పిటల్ ప్రారంభించడం శుభ పరిమాణం అన్నారు.డాక్టర్ రేవంత్ రెడ్డి,డాక్టర్ స్పందనను అభినందించారు. ఆస్పత్రినీ మండలంలో ప్రారంభించడం పట్ల వారిని అభినందించారు. స్పందన హాస్పిటల్ నందు 24 గంటలు సేవలు అందించడం జరుగుతుందని డాక్టర్ రేవంత్ రెడ్డి, డాక్టర్ స్పందన తెలిపారు. ఆసుపత్రిలో ఓపి పాయిజన్, పాముకాటు పాయిజన్, హార్ట్ ఎటాక్,డెంగ్యూ,మలేరియా, షుగర్,బిపి ఆస్తమా, థైరాయిడ్, హాస్పిటల్ నందు ల్యాబ్, ఈసిజి, ఎక్స్ రే, సౌకర్యాలు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. మండల ప్రజలు తమ హాస్పిటల్ యొక్క సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మునిపెల్లి సాయి రెడ్డి, రాజేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ చింతల కిషన్, గార్ల సంజు గ్రామ పెద్ద మనుషులు గట్టుకరాడి. రాజు నాయక్ నారాయణ నాయక్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,



# టపాసుల విక్రయాలకు అనుమతి తప్పనిసరి

## సీఐ వినోద్

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్, 17
ఇందల్వాయి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శుక్రవారం కమీషనర్ ఆఫ్ పోలీస్ నిజామాబాదు ఆదేశాల మేరకు ఇందల్వాయి మండలంలో బాణాసంచా దుకాణం యజమానులకు,గోదాములు నిర్వహించే వ్యాపారులకు సంబంధిత అధికారుల అనుమతులు తీసుకోని దుకాణాలు నిర్వహించి తగు జాగ్రత్తలను పాటిచాలని అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.లేనియెడల అట్టి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ వినోద్ అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సందీప్ పాల్గొన్నారు.





## ఆదర్శ పాఠశాలలో 12 రోజులు స్వేచ్ఛ పక్వాడ

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 17 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాల అండ్ కళాశాలలో స్వచ్ఛ పక్వడ పన్నెండు రోజుల కార్యక్రమాన్ని శుక్రవారం స్వచ్ఛత ప్రతిజ్ఞతో ప్రారంభించారు.మొదటి రోజులో భాగంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు పిల్లలు ఉపాధ్యాయులచే స్వచ్ఛభారత్ సుందర్ భారత్ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని అలాగేపాఠశాలు,కార్యాలయాలు,గ్రామాలు, పట్టణాలు,అందరూ కలిసి పరిసరాలను శుభ్రంగా ఉంచి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన భారతదేశ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరు తమ ఇల్లు,పాఠశాల,వీధి, పరిసరాలను శుభ్రంగా ఉంచితే మన దేశం మరింత అందంగా ఆరోగ్యంగా మారుతుందని తెలియజేశారు. విద్యార్థులు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండ చెత్త బుట్టలో వేయడం,మొక్కలు నాటడం,నీటి వృధాను అరికట్టడం,వ్యక్తిగత శుభ్రతను పాటించడం వలన స్వచ్ఛభారత్ సుందర భారత్ తయారుచేయవచ్చని తెలియజేశారు.శుభ్రతే భగవంతత్వానికి దగ్గర దారి అని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సౌమిత్రి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బంద్ కు బిఆర్ఎస్ మద్దతు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 17 (ప్రజా జ్యోతి)
తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు నేడు తెలంగాణ రాష్ట్ర బంద్ ఇవ్వడం జరిగింది. దీనికి తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రూరల్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాజిరెడ్డి జగన్ మద్దతు ప్రకటించడంతో సిరికొండ మండలంలో బిఆర్ఎస్ పార్టీ తరపున బందులో పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించాలని, నిజామాబాద్ రూరల్ సిరికొండ బిఆర్ఎస్ నాయకులకు విజ్ఞప్తి చేసిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్. నేడు బీసీ జేఏసీ రాష్ట్ర బందు పిలుపుమేరకు, వ్యాపారవేత్తలు, ప్రైవేట్ స్కూలు, గవర్నమెంట్ స్కూలు, సిరికొండ మండలంలోని అన్ని గ్రామాల దుకాణదారులు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించగలరని విజ్ఞప్తి చేస్తున్నాం నేడు జరిగే బందుకు రాజకీయాలకతీతంగా బీసీ నాయకులందరూ ఏకం కావలసిన సమయం వచ్చిందని 42 శాతం బీసీ సీట్లు సాధించేంతవరకు బీసీలమంతా ఒకటే ఐక్యంగా ఉండాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## చౌట్ పల్లి ఆరోగ్య కేంద్రం తనిఖీ

కమ్మర్ పల్లి అక్టోబర్ 17,ప్రజా జ్యోతి
కమ్మర్ పల్లి మండలం చౌటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సాయంత్రం జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజశ్రీ, జిల్లా సర్వేనెంబర్ అధికారి డాక్టర్ నాగరాజ్ జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆర్మూర్ డివిజన్ మలేరియా అధికారి సాయి, ప్రవీణ్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టోర్ ను తనిఖీ చేయడం జరిగినది మందులు వాటి వివరాలు వాటి నిలువలు మొదలవాటుని ఆడిట్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ స్పందన, ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ, ఫార్మసిస్ట్ అరుణ్,ల్యాబ్ టెక్నీషియన్ పవన్, డి ఓ మధు,సిబ్బంది పాల్గొన్నారు



## రేవంత్ రెడ్డీ చిత్ర పటానికి పాల భిషేకం

కమ్మర్ పల్లి అక్టోబర్ 17,ప్రజా జ్యోతి.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశం లో నిజామాబాద్ జిల్లా కు వ్యవసాయ కళాశాల మంజూరు చేసిన సందర్భంగా కమ్మర్ పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకెట రవి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఇంతకు ముందు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఇప్పుడు మన జిల్లా వాస్తవ్యుడు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవతో వ్యవసాయ కళాశాల మంజూరు చేయడం నిజామాబాద్ జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టం అని ఈ సందర్భంగా రాష్ట్ర క్యాబినెట్ మంత్రి వర్గం కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పడిగెల ప్రవీణ్ సల్లూరి గణేష్ గుడిసె అంజమ్మ నూకల బుచ్చి మల్లయ్య నిమ్మ రాజేంద్రప్రసాద్ గోపిడి లింగారెడ్డి నరేందర్ శైలేందర్ సింగిరెడ్డి శేఖర్ కొమ్ముల రవీందర్ నాగరాజు పూజారి శేఖర్ సింగిరెడ్డి ప్రతాప్ ఆల్గోట్ రంజిత్ వేములవాడ జగదీష్ దులూర్ కిషన్ సుంకరి గంగాధర్ కంపదండి అశోక్ తదితరులు పాల్గొన్నారు

## హాస్పిటల్ లో మందుల స్టాక్ తనిఖీ

కమ్మర్ పల్లి అక్టోబర్ 17,ప్రజా జ్యోతి.
కమ్మర్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రమేష్, వైద్యాధికారులు డాక్టర్ నరసింహస్వామి, హసీనా, ప్రత్యేక అధికారైనటువంటి స్టేట్ ఆఫీసర్ సత్య చంద్రిక,డి డి టాస్క్ ఫోర్స్ మందుల వివరాలు స్టాకు అన్నీ కూడా పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టాటిస్టికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్, జిల్లా ఫార్మసీ ఆఫీసర్ నారాయణ, ఫార్మసిస్ట్ శరత్, ఆకుల మారుతి సూపర్వైజర్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కమ్మర్ పల్లి అక్టోబర్ 18,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండల కేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో శుక్రవారం రోజున మొక్కజొన్న కొనుగోలు కేంద్రాని నిజామాబాద్ జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చైర్మన్ రేగుంట దేవేందర్,ఎఎంసి చైర్మన్ పాలేపు నర్సయ్య,వైస్ చైర్మన్ సుంకెటబుచ్చన్న, కాంగ్రెస్ నాయకులు సుంకెట్ రవి, బుచ్చి మల్లయ్య, క్లస్టర్ అధికారి పోశన్న ,స్థానిక ఎ.ఓరమ్యశ్రీ,ఎ.ఇ.ఓ జె కావ్య ,సొసైటి డైరెక్టర్లు,సీఈఓ శంకర్ గ్రామ రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.




## తేయూలో సంబరాన్ని అంటిన అంబరాలు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 17 (ప్రజా జ్యోతి)
వ్యవసాయ కళాశాల మంజూరు తో తేయులో అంబరాన్నంటిన సంబరాలు. నిజామాబాద్ జిల్లాకు వ్యవసాయ కళాశాల ప్రభుత్వం మంజూరు చేయడంతో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి కేయూ పరిశోధక విద్యార్థి సంఘం అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. జిల్లాకు వ్యవసాయ కళాశాల మంజూరు చేయడాని పరీక్షిస్తూ డిచ్పల్లి తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పుప్పల రవి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల నాయకుడు రాష్ట్ర కాంగ్రెస్ రథసారథి ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జిల్లానుఎడ్యుకేషన్ అబ్బుగా మారుస్తున్నారని, కళాశాల మంజూరుకు కృషి చేసిన మాజీ మంత్రి మాండ వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేలు డాక్టర్ భూపతిరెడ్డి, సుదర్శన్ రెడ్డి లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు విద్యార్థులు అంబరాన్ అంటే ఎలా సంబరాలు చేసుకున్నారు.

## మాల సంఘాల మద్దతు

### బందును విజయవంతం చేయాలని పిలుపు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 17 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 18వ తేదీన బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బంద్కు మాల మహానాడు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బీసీ బంద్కు మద్దతు కోరుతూ నిన్న హైదరాబాద్లో బీసీ సంఘాల జేఏసి వైస్ చెర్మన్ వి. ఆర్.నారగోని , వర్కింగ్ చెర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితర బీసీ నాయకులు మాల మహానాడు నేతలను కలిశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాల సంఘాల నాయకులు ఈ నెల 18 న రాష్ట్ర బందుకు మద్దతు తెలియజేశారు. బీసీ సంఘాల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన రాష్ట్ర బంద్ను విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందిస్తామని మాల సంఘాల నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అదేవిధంగా రాష్ట్ర బందులో మాలలు అంతా కలిసి పాల్గొని విజయవం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్ గారు, చీఫ్ కో ఆర్డినేటర్ తాళ్లపల్లి రవి గారు, గౌరవ చైర్మన్ చెరకు రాంచందర్ గార్ల ఆదేశాల మేరకు నిజామాబాదు జిల్లా మాల మహానాడు కూడా బి. సి. లకు పూర్తి మద్దత్తు తెలిపారు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గైని గంగారాం గారు, జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్ కుమార్ గారు, ప్రధాన కార్యదర్శి సక్కి ప్రభంజన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకరి విజయ, నగర అధ్యక్షులు సక్కి చంద్రశేఖర్, రూరల్ మండలం అధ్యక్షులు బేగరి శోభన్, దండు అనిల్, మారుతీ, యువజన నాయకులు ప్రశాంత్, సుభాష్, మహిళా నాయకులు మంజుల, ఈశ్వారి రాజమణి, భూలక్ష్మి, లావణ్య, పద్మ,తదితరులు పాల్గొని మద్దత్తు తెలిపారు.

## కల్తీ కాలనాగు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 17 (ప్రజా జ్యోతి)
కల్తీ మందులు కల్తీ రసాయన ఎరువులతో
పంటలు పండిస్తూ కల్తీ కాలనాగును పెంచి
పోషిస్తున్నాం

శకుని ఆకలి కేకలు మరచి పోయమా
అన్నమే దొరకని ఓ రోజు వస్తుందని
మరచి పోయాం

ప్రకృతి మాత పచ్చకోకను చించేసి
అరణ్యాలు మింగేసి
తెగిన గాలిపటంలా
ఆనందాన్ని అనుభవిస్తున్నాం

ప్లాస్టిక్‌ను పకృతి మాత కడుపులో పడేస్తూ
పడగ విప్పిన కాలుష్య కాలనాగు క్రింద ఉన్నామని
మరచి పోతున్నాం

అన్నం పరబ్రహ్మ స్వరూపం అని మరచి
ధన దర్పంతో విందులు వినోదాల పేరుతో
మిగిలిన అన్నం ను పడేస్తూ
వీధి చివర చెత్త డబ్బాల దగ్గర
ఎండిన డొక్కలతో ఆకలితో అలమటిస్తున్న
అనాధలను మరచి పోతున్నాం

పకృతి మన ఇంటి రేపటి దీపాలను
ఆర్పేయక ముందే ప్లాస్టిక్ వాడకాన్ని
కల్తీ రసాయన ఎరువులను
పూర్తిగా మానేయడం చెట్లను నాటడం
చెయ్యాలని కోరుకుంటూ

రచన మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
**చరవాణి 93470 42218**

